ప్రజాశక్తి

ఆదివారం 30 ఏప్రిల్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మళ్ల, కృష్ణమూర్తి సేవలు మరువలేం

◆ కడవరకూ పేదల పక్షానే పోరాటం ◆ సంస్మరణ సభల్లో వక్తల ఉద్ఘాటన

◆ నివాళ్లర్పించిన పలు పార్టీల, ప్రజా సంఘాల నేతలు, ప్రజలు

ప్రజాశక్తి ప్రచురించిన మళ్ల సత్యనారాయణ సంస్మరణ ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

ప్రజాశక్తి - అనకాపల్లి, ఆరిలోవ విలేకరులు

సిపిఎం సీనియర్ నేతలు మళ్ల సత్యనారాయణ, వి.కృష్ణమూర్తిల సేవలు మరువలేమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఇటీవల మృతిచెందిన మళ్ల సత్యనారాయణ సంస్మరణ సభ అనకాపల్లి జిల్లా కేంద్రంలోని పూడిమడక రోడ్డులో ఉన్న ఆయన స్వగృహం వద్ద, వి.కృష్ణమూర్తి సంస్మరణ సభ విశాఖ నగరంలోని ఆరిలోవ, క్రాంతినగర్‌లో శనివారం జరిగాయి. ఆయా సభలకు పలు రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నేతలు, కార్మికులు, ప్రజలు హాజరై నివాళ్లర్పించారు.

మళ్ల సత్యనారాయణ సంస్మరణ సభలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లిలో సిపిఎం నిర్మాణానికి మళ్ల అద్వితీయ కృషి చేశారన్నారు. వర్తక సంఘ సంస్థలను ప్రభుత్వం మూసివేసిన తరుణంలో వాటిని తెరిపించేందుకు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. నేటి తరుణంలో కమ్యూనిస్టుల అవసరం దేశానికి ఎంతైనా ఉందన్నారు. మళ్ల విగ్రహాన్ని అనకాపల్లి పట్టణంలో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకరిస్తానన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ 1980లో సిపిఎం సభ్యునిగా చేరిన మళ్ల సత్యనారాయణ కార్మిక, కర్షక ఉద్యమాల నిర్మాణంలో కీలకపాత్ర పోషించారన్నారు. నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారన్నారు. రెండుసార్లు కౌన్సిలర్‌గా పని చేశారన్నారు. డాక్టర్ శివ నారాయణ మాట్లాడుతూ అనకాపల్లిలో వైద్య శిబిరాల నిర్వహణకు మళ్ల వేసిన పునాదే కారణమన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వైఎల్.నరసింగరావు మాట్లాడుతూ రోజుకో పార్టీ మారుతున్న నేటి రాజకీయ నేపథ్యంలో తన జీవిత పర్యంతం కమ్యూనిస్టుగానే కొనసాగుతూ మళ్ల ఎన్నో సేవలు అందించారన్నారు. మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ మళ్లతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ మళ్లది ముక్కుసూటితత్వమన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు టిఎస్.అజయ్ కుమార్ మాట్లాడుతూ మళ్ల దొడ్డి రామునాయుడు భవన నిర్మాణంలో మిగతా 2లో..

కృష్ణమూర్తికి నివాళ్లర్పిస్తున్న వెలగపూడి, శర్మ తదితరులు

ఏర్పాట్లును పరిశీలిస్తున్న మంత్రి అమర్‌నాథ్, వైవి.సుబ్బారెడ్డి, మల్లికార్జున

సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - మధురవాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న విశాఖ జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునలతో కలిసి శనివారం ఉదయం పరిశీలించారు. ముందుగా రుషికొండ వద్ద ఐటి హిల్స్, హిల్ నెంబర్ 4 ప్రధాన కార్యక్రమ స్థలం, హెలీప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. వచ్చే నెల 3న సిఎం విశాఖ పర్యటనలో భాగంగా రుషికొండ వద్ద ఐటి హిల్స్, హిల్ నెంబర్ 4లో వైజాగ్ టెక్ పార్క్‌కు శంకుస్థాపన చేస్తారని అన్నారు. రూ.14,634 కోట్లతో 130 ఎకరాల విస్తీర్ణంలో 200 మెగా వాట్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రాబోయే 5 నుంచి 7 సంవత్సరాలలో పూర్తి స్థాయిలో ఈ సంస్థ నెలకొల్పి, అందులో 24,990 మందికి ప్రత్యక్షంగానూ, మరో 10,610 మందికి పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డాక్టర్ సిఎం త్రివిక్రమ్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, డిసిపిలు, రెవెన్యూ అధికారులు, జివిఎంసి జోనల్ కమిషనర్లు, సిబ్బంది, విఎంఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ సంఘాల గుర్తింపును పునరుద్ధరించాలి

▶ వార్త 2లో..

జెఇఇ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

▶ వార్త 8లో..

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

▶ వార్త 2లో..

పోలీసులు సీజ్ చేసిన తిరుమల ఆసుపత్రి, ఇన్‌సెట్‌లో ఎమ్‌డి పరమేశ్వరరావు

కిడ్నీ మార్పిడి కేసులో..

పోలీసుల అదుపులో ఆసుపత్రి ఎమ్‌డి

గుట్టుచప్పుడు కాకుండా విచారణ వార్త మెయిన్‌లో..

ఉక్కు పరిరక్షణకు..

3న రాస్తారోకోలను జయప్రదం చేయండి

విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి పిలుపు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుంచి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకునేందుకు మే 3న జిల్లా వ్యాప్తంగా జరుగనున్న రాస్తారోకోలను ప్రజలు జయప్రదం చేయాలని విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి సమావేశం పిలుపునిచ్చింది. శనివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో జెఎసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ త్యాగాలతో ఏర్పడ్డ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. ప్లాంటుకు కేంద్రం కేవలం రూ.5 వేల కోట్లు పెట్టుబడి పెడితే తిరిగి కేంద్రానికి రూ. 50 వేల కోట్లు ఆదాయాన్ని స్టీల్‌ప్లాంట్ సమకూర్చిందని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు, మహిళలు, వికలాంగులకు సామాజిక న్యాయం

మాట్లాడుతున్న జగ్గునాయుడు

కల్పించిందన్నారు. కోవిడ్ కాలంలో లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా చేసి వేలాది మంది ప్రాణాలను కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. అటువంటి విశాఖ మణిహారాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్ట్రాటజిక్ సేల్ పేరుతో వంద శాతం మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మళ్ల, కృష్ణమూర్తి సేవలు మరువలేం

కీలకపాత్ర పోషించారన్నారు. జెవివి నాయకులు కృష్ణాజీ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమం ఉన్నంతవరకు మళ్ల బతికే ఉంటారన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ మళ్ల ఆశయాలను కొనసాగించేందుకు కార్మిక, కర్షక వర్గాలు నడుం బిగించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మళ్ల లేని లోటు కార్మిక వర్గాలకు పూడ్చలేనిదన్నారు. కార్యక్రమంలో ఉషోదయ రమణాజీ, శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, తదితరులు మాట్లాడారు. సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, సిపిఐ నాయకులు వైఎన్.భద్రం, వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, పొలిమేర మణి, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, జిల్లా ముఠా వర్కర్ల సంఘం గౌరవ అధ్యక్షులు భీశెట్టి అప్పారావు, బొప్పే ఉమామహేశ్వరరావు, ఎన్‌టిఆర్ ఆసుపత్రి జిల్లా డైరెక్టర్ డాక్టర్ రామ్మూర్తి, డావెన్సీ స్కూల్ కరస్పాండెంట్ కర్రి సుందరయ్య, మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.వరలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగశేషు, కౌలు రైతు సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు పాల్గొన్నారు.

కృష్ణమూర్తి సంస్మరణ సభ

ఆరిలోవ, క్రాంతినగర్‌లో సిపిఎం సీనియర్ నాయకులు కృష్ణమూర్తి సంస్మరణ సభ నిర్వహించారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, తెలుగుదేశం, వైసిపిల నేతలు, పలు ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కృష్ణమూర్తి అమర్‌రహే.. అంటూ అక్కడకు వచ్చిన వారంతా నినాదాలు చేశారు. కృష్ణమూర్తి చిత్రపటం వద్ద ఘన నివాళ్లర్పించారు. సిపిఎం ఆరిలోవ జోన్ కార్యదర్శి వి.నరేంద్రకుమార్ అధ్యక్షతన సభ జరిగింది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ ఆరిలోవ ఏర్పాటైన దగ్గర నుంచీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృష్ణమూర్తి పోరాటాలు నడిపారన్నారు. పోరాటాల్లోకి వచ్చే వారికి ప్రజా సంఘాల్లో బాధ్యతలు అప్పగించి చురుకుగా పని చేసేలా ప్రోత్సహించారన్నారు. ఆయన బతికున్నప్పుడే కాకుండా చనిపోయిన తరువాత కూడా తన దేహం, అవయవాలు ఉపయోగపడాలని సంకల్పించి వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తన దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇచ్చి ఆదర్శ కమ్యూనిస్టుగా నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు కృష్ణమూర్తి అని కొనియాడారు. తన స్వార్థం కోసం కాకుండా పొరుగువారి కోసం పాటు పడిన వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. వైసిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పరితపించే నిబద్ధతగల వ్యక్తి కృష్ణమూర్తి అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ కృష్ణమూర్తి మృతి పార్టీకే కాకుండా వారి కుటుంబానికి, ప్రజా ఉద్యమానికి తీవ్ర లోటని అన్నారు. కుటుంబం మొత్తాన్నీ ఆదర్శంగా తీర్చిదిద్ది ఉద్యమాలవైపు మరల్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం అవయవదానంపై నాయకులు అవగాహన కల్పించారు. దీనికి స్పందించిన కొంత మంది నాయకులు, కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు మరణాంతరం అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు.

3న రాస్తారోకోలను జయప్రదం చేయండి

అమ్మకానికి పెట్టిందని తెలిపారు. ఈ ద్రోహానికి వ్యతిరేకంగా రెండేళ్ళుగా ఉద్యమం జరుగుతున్నా.. మోడీ సర్కారు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్లాంటును చావు దెబ్బ తీసి తన అనుయాయులకు కట్టబెట్టే కుట్ర చేస్తోందన్నారు. కీలకమైన బ్లాస్ట్ ఫర్నేస్ 3ని మూసివేసిందని తెలిపారు. ముడిసరుకు, వర్కింగ్ క్యాపిటల్, సొంత గనులు ఇవ్వడం లేదని, రైల్వే రేక్స్‌కు కోత పెట్టిందని, ఇలా పలు ఆటంకాలు సృష్టించిందని విమర్శించారు. 8500 మంది నిర్వాసితులకు ఇంతవరకూ ఉద్యోగాలివ్వలేదన్నారు. తాజాగా ప్లాంటు ఉత్పత్తి ఆగకుండా నివారించేందుకని యాజమాన్యంతో ఇఒఐని ప్రతిపాదించి, బిడ్స్‌ను ఆహ్వానించిందని అన్నారు. వీటిలో ఎన్ఎండిసి, సెయిల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను పాల్గొనివ్వడం లేదని తెలిపారు. దేశ, విదేశీ ప్రయివేటు సంస్థలను అనుమతిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో మే 3న రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు చేయాలని రాష్ట్ర కార్మిక, ప్రజా సంఘాల జెఎసి పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. విశాఖ ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున రాస్తారోకోల్లో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జెఎసి నేతలు పడాల రమణ, భోగవిల్లి నాగభూషణం, కె.రామ్మూర్తి, వై.మస్తానప్ప, విళ్ళా రామమోహన్‌కుమార్, ఎన్.కనకారావు, కె.మల్లయ్య, ఎస్.జ్యోతీశ్వరరావు, కె.సంతోష్, యు.నాగరాజు, వై.సత్యవతి, కె.శంకరరావు, ఎల్‌జె.నాయుడు, జి.నాయినబాబు, ఎం.మన్మథరావు, ఎంఎస్.కృష్ణారావు, కె.లక్ష్మి, డి.అప్పారావు, కె.ఈశ్వరరావు, వై.రాజు పాల్గొన్నారు.

758వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు శనివారానికి 758వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సిఐటియు పెందుర్తి జోన్ నాయకులు కూర్చున్నారు.

చెత్తను తరలించరూ..

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి 16, 23వ వార్డుల పరిధిలోగల మద్దిలపాలెం, కెఆర్ఎం.కాలనీ ప్రధాన కాలువల్లో తీసిన చెత్తను వెంటనే తరలించాలని సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు అధికారులను కోరారు. చెత్తను తరలించకుండా కుప్పలు కుప్పలు పోగుపెట్టడం వల్ల దుర్వాసన వెదజల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఆక్రమణలు...ఆరోపణలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'ప్రయత్నించే వరకూ ఎవరేమి చేస్తారో ఎవరికీ అర్థం కాదు'...అన్న సామాజికవేత్త సైరస్ మాటలు నిజం చేసేలాగ అధికారంలోకి వచ్చిన వైసిపి తీరు కనిపిస్తోంది. తమ ప్రభుత్వ హయాంలో ఒక్క గజం కూడా దురాక్రమణ కానివ్వం అంటూ వైసిపి ప్రభుత్వ పెద్దలు చిలక పలుకులు గతంలో పలికారు. తాజాగా ఏ నోటా అది కానరావడం లేదు. విశాఖ నగరం చుట్టూ భూ ఆక్రమణల ఉచ్చు బిగుసుకుంటోంది. చెరువులు, గెడ్డలు, కొండలు, వాగులు, వంకలు అన్నీ కబ్జాకు గురౌతున్నాయి. రహదారులను సైతం వదలకుండా అధికార పార్టీ పెద్దలు దురాక్రమణలకు పాల్పడుతున్నారు. రెవెన్యూ, జివిఎంసికి చెందిన అధికారులు చోద్యం చూడడం మినహాయిస్తే ఏ ఒక్క భూ దురాక్రమణపైనా చర్యలు తీసుకోవడం లేదు. విశాఖ జిల్లాలో పెందుర్తి, గాజువాక, చినగదిలి మండలం, భీమిలి, మధురవాడ, ఎండాడ, రుషికొండ వంటి చోట్ల ప్రభుత్వ డి పట్టా భూములు, పోరంబోకు, గెడ్డలు, వాగులు, ప్రజా రహదారులు, పబ్లిక్ పార్కులు లెక్కకు మిక్కిలి వైసిపి పెద్దల గుప్పెట్లోకి వెళ్లిపోతున్నాయి.

స్థానిక నేతలదే హవా

భూముల కబ్జాల్లో ఎక్కడికక్కడ స్థానిక నాయకులే చక్రం తిప్పుతున్నారు. అందినకాడికి దోచుకోవాలనే తత్వం నానాటికీ పెరిగిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ప్రతిపక్షాలకు చెందిన పెద్ద వ్యక్తులు గతంలో పాల్పడిన భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవడం కొనసాగిస్తూనే ఉంది. కానీ తాజాగా జరుగుతున్న భూముల ఆక్రమణలపై మాత్రం

స్పందించక పోవడం చూస్తే తమ పార్టీ వారికి ఒక రూల్, విపక్షాలకు మరొక రూల్ అన్న చర్చ ప్రజానీకంలో జరుగుతోంది. సాగర్‌నగర్, ఎండాడ, రుషికొండల్లో పలు భూ దురాక్రమణలు సాగిపోతున్నా చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ టేబుళ్లపై ఈ ప్రభుత్వ భూముల దురాక్రమణలపై లేఖలు, డాక్యుమెంట్లు ఆధారాలతో సహా ఉన్నా కనీస స్థాయి దర్యాప్తు కూడా నిర్వహించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు.

గత సర్కారు నుంచీ పప్పుబెల్లాల సంస్కృతి

కళ్లముందు కనిపించే ప్రభుత్వ భూముల్లో భారీ భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు సాగిపోతున్నా అధికారులకు చలనం రావడం లేదు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అధికార యంత్రాంగాన్ని రాజకీయ నాయకులు తమ గుప్పెట్లో పెట్టుకుని వేల ఎకరాల కబ్జాలకు పాల్పడి, రెవెన్యూకు పప్పుబెల్లాలు సమర్పించుకుని అడ్డంగా దొరికిపోయిన సన్నివేశాలు కోకొల్లలున్నాయి.

2019లో అధికారంలోకి వైసిపి వచ్చిన తర్వాత భారీ స్థాయిలో భూ కబ్జాదారులు అధికారులను వశపరచుకుని తమ పని కానిచ్చేస్తున్నారన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. సర్వే నెంబర్లతో సహా పత్రికల్లో పలు భూ కబ్జాలకు చెందిన కథనాలు గడచిన కొన్ని రోజులుగా ప్రచురితం అవుతున్నా స్పందించిన దాఖలా రెవెన్యూకు లేదు. ఇదే కొనసాగితే ప్రభుత్వ భూమి గజం కూడా మిగలదు సరికదా ప్రైవేట్ రియల్ దందాలు పెరిగి హింసాత్మక ఘటనలు పెట్రేగి, సామాన్యుల జీవనం ప్రమాదంలో పడే ప్రమాదం విశాఖలో దాపురించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

టీచర్ ట్రైనింగ్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పిల్లల విద్యలో ఆన్‌లైన్ టీచర్ ట్రైనింగ్ కోర్సుల కోసం మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ చైల్డ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అడ్మిషన్ కో-ఆర్డినేటర్ గుడివాడ పద్మ రజని, ఫ్యాకల్టీ సుధా మీనన్ తెలిపారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. టీచర్ ట్రైనింగ్ కోర్సుల కోసం ఎటువంటి వయోపరిమితీ లేదని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు నేషనల్ సెల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో పార్ట్ టైంగా పని చేస్తూ ఈ కోర్సులు చేసే అవకాశం ఉందని చెప్పారు. ఇతర వివరాలకు 7356666101, 09288026142 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

పోస్టల్ సంఘాల గుర్తింపును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అర్థం పర్థం లేని కారణాలతో రెండు పోస్టల్ ఉద్యోగ సంఘాల గుర్తింపును కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం అప్రజాస్వామికమని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) విశాఖపట్నం డివిజన్ అధ్యక్షులు ఎం.కామేశ్వరి, ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐపిఇయు), నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్ఎఫ్‌పిఇ) సంఘాలకు పోస్టల్ శాఖలో 70 శాతంపైన సభ్యుల బలం ఉందని, వాటి గుర్తింపును 5 శాతం బలం కూడా లేని ఓ సంఘం ఫిర్యాదుపై రద్దు చేయడం ఏమాత్రమూ సమర్థనీయం కాదని అన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. శనివారం జగనన్న గృహ నిర్మాణ పథకం, మౌలిక సదుపాయాల కల్పనపై కలెక్టర్ తన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్, జివిఎంసి కమిషనర్, విఎంఆర్‌డిఎ ఇంజినీరింగ్ సిబ్బంది, పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఎపి జెఎసి అమరావతి జిల్లా చైర్మన్‌గా నాగేశ్వరరావు రెడ్డి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎపి జెఎసి అమరావతి విశాఖపట్నం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం జరిగాయి. పరిశీలకులుగా ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.కృష్ణమూర్తి హాజరయ్యారు. జెఎసి అమరావతి విశాఖపట్నం జిల్లా చైర్మన్‌గా సత్తి నాగేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కె.శ్రీనివాస్‌రావు, ఎస్ఎ.త్రినాధ్‌రావు, వైస్ ఛైర్మన్లుగా ఎ.శ్రీనివాసరావు, నమ్మి శ్రీనివాసరావు తదితరులు ఎన్నికయ్యారు.

నేటితో ముగియనున్న ఆస్తి పన్ను రాయితీ గడువు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆదివారంతో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్ను రాయితీ గడువు పూర్తవుతుందని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 30లోగా ఆస్తి పన్ను ఏక మొత్తంలో చెల్లిస్తే ప్రభుత్వం ఐదు శాతం రాయితీ కల్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆదివారం అయినప్పటికీ జివిఎంసి ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోన్ల కార్యాలయాల్లోని సౌకర్య కేంద్రాలూ ఉదయం 8 గంటల నుంచి తెరిచి ఉంటాయని తెలిపారు

In the Honourable Court of the 2nd Additional District Judge Parvatipuram
MOP 02/2023

Between:
Kilana Parvathi and others .....Petitioners
And:
Yalagada Krishna and others ....Respondents

To,
R2. Rokkam Kishore Kumar, S/o Neelachalam, D.No. 39-33-108/5, Flat No. 302, Bharathi Residency, Madhavadara, VISAKHAPATNAM

Take notice that the claim Petition filed by the petitioners against you and others claiming compensation for the death of Kilana Gavarayya in a motor vehicle accident, has been posted to **08.05.2023** for your appearance before the above court at **10.30 am**. Take notice that if you fail to attend the court on the day above mentioned either in person or through an authorized person, the matter will be heard and determined in your absence.

// By order of the Court//

Parvatipuram
Dt. 30.04.2023

G.G.K. Sarma
Advocate, BOBBILI

మహారాజశ్రీ బొబ్బిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టువారి దివ్యసముఖమునకు
EP 50/2021 in OS 129/2019

Between:
చనమల్ల కనకరాజు ....వాది/డిక్రీ హోల్డరు
And:
రాజాన పూలమ్మ వగైరాలు ....ప్రతివాదులు/జడ్జిమెంటు డెటార్స్

యిందు డిక్రీ హోల్డరు అయిన చనమల్ల కనకరాజు పై కోర్టులో మీ అందరిపై డిక్రీ పొందియున్నారు. మరియు మీ అందరిపై దావా ఆస్తిని వేలం వేయించవలసినదిగా కోర్టులో EP 50/2021 దాఖలు చేసియున్నారు. సదరు EP 50/21 కోర్టువారి ఆదేశాల ప్రకారము మీకు (రాజాన మోహనరావు S/o లేటు వేణు) అనేకమార్లు నోటీసులు కట్టియున్నారు. కానిమీరు ఎక్కడ ఉన్నది తెలియలేకపోవుటవలన మీకు నోటీసులు జారీ కాబడలేనందువలన ఈ ప్రకటనకు ఆదేశాలు జారీ చేసియున్నారు. కావున మీరు బొబ్బిలి కోర్టులో **తే 05-07-2023ది నాడు ఉదయం 10-30 గం॥లకు** హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీపై పరోక్షముగా తీర్పు యివ్వబడును అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

బొబ్బిలి,
తేది:30-4-2023

దాసరి అప్పలరాజు,
బి.కాం., బి.ఎల్.
అడ్వకేట్, అంట్యాకులవీధి,
బొబ్బిలి, సెల్ : 9440306505

BEFORE THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL- CUM - IV ADDITIONAL DISTRICT JUDGE (SC & ST) AT VIZIANAGARAM
M.V.O.P.No.171/2021:: I.A. No. /2023

Between:
Lekkala Atchibabu .....Petitioner
And:
G. Jaggarao and another ...Respondents
To
R-2
G.Raju S/o Demudu, aged 46 years, Hindu, owner of lorry AP 35T8289 Resident of Pulugupalem village, Pendurthi Mandal, Visakhapatnam District.

NOTICE

Please take notice that the above matter stands posted to **15-06-2023** for appearance at **10:30 am** before the above Court, failing which the matter will be decided in your absence.

ADVOCATE FOR THE PETITIONER
Boora Satyanarayana
Advocate, Vizianagaram,
Cell: 9346434566

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-పద్మనాభం : అన్ని పంచాయతీల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఎంపిపి కె.రాంబాబు ఆదేశించారు. మండల కార్యాలయంలో శనివారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా సమీక్షించారు. ముందుగా ఐసిడిఎస్‌పై జరిగిన సమీక్షలో బి.తాళ్లవలస పంచాయతీ పరిధి బోత్సపేట గ్రామంలో అంగన్‌వాడీ భవనాన్ని అసంపూర్తిగా వదిలేశారని ఎంపిటిసి సభ్యుడు చందక పైడినాయుడు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి అధికారులు స్పందిస్తూ నిధులు లేక పూర్తికాలేదని తెలిపారు. దీనిపై ఎంపిపి కె.రాంబాబు స్పందిస్తూ ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తిచేస్తామని చెప్పారు. నాడు-నేడు పథకం కింద ఆరు భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. నీటిపారుదుల శాఖకు సంబంధించి సమీక్ష జరుగుతుండగా రెండు చెరువుల మదుములు మరమ్మతులకు గురయ్యాయని నిధులు మంజూరుచేయాలని ఐనాడ గ్రామానికి చెందిన మామిడి శివ కోరారు. గృహ నిర్మాణాలపై ఆ శాఖ ఎఇ మాట్లాడుతూ, అన్ని గ్రామాలో లబ్ధిదారులు ఇళ్ల పూర్తిచేయాలని, వారం రోజుల్లో బిల్లులు వస్తున్నాయని చెప్పారు. రోడ్డు భవనాలు శాఖ సమీక్షలో ఐనాడ గ్రామానికి చెందిన మామిడి శివ రేవిడి నుంచి ఐనాడ వరకు రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. ఇదే సమయంలో ఎంపిపి కె రాంబాబు మాట్లాడుతూ, అనంతవరం నుంచి గంధవరం రోడ్డులో పెంట గ్రామం నుంచి కొవ్వాడ వరకు పూర్తిగా శిథిలమైందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పద్మనాభం నుంచి రెడ్డిపల్లి రోడ్డు పనులు నత్తనడక సాగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు పనుల సమయంలో తాగునీటి పైపులైన్ పాడైపోయిందని, దీంతో తాగునీటికి రెడ్డిపల్లి గ్రామస్తులు ఇబ్బందులుపడుతున్నారని, మరమ్మతులు చేపట్టాలని రెడ్డిపల్లి ఉప సర్పంచ్ ఎస్.ఆదిబాబు కోరారు. వైద్యశాఖ సమీక్షలో వైద్యాధికారి స్వప్న వివరాలు అందించారు. ఆర్‌టిసిపై సమీక్షలో ఎంపిపి రాంబాబు మాట్లాడుతూ, కొవ్వాడ బస్సును పునరుద్ధరించారని, దీనిని గంధవరం వరకు పొడిగించాలని, పద్మనాభం నుంచి బీమిలి షటిల్ సర్వీసు బస్సులు నడపాలని కోరారు. ఈ సమావేశానికి విద్య, అటవీ, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు హాజరుకాలేదు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.విజయకుమార్, తహాశీల్దార్ శ్రీవల్లీ, వైస్ ఎంపిపి ఈర్ల రాజేశ్వరి, వైసిపి మండల అధ్యక్షులు కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భూమి ఇచ్చిన రైతుకు న్యాయం చేయాలి : ఎమ్మెల్యే

ప్రభుత్వానికి భూమి ఇచ్చిన ప్రతి రైతుకూ న్యాయం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశించారు. మండల సమావేశం ముగిసిన సమయంలో వచ్చిన ఆయన అధికారులతో మాట్లాడారు. సచివాలయాల సిబ్బంది పని తీరు, వాలంటీర్ల పనిని పరిశీలించి మే 10వ తేదీకి నివేదిక ఇవ్వాలని ఎంపిడిఒ ఎం విజయకుమార్‌ను ఆదేశించారు. జాతీయ పంచాయతీ దినోత్సవం నేపథ్యంలో సర్పంచులను సత్కరించారు.

ఫుట్ వే నిర్మించండి

ప్రజాశక్తి -మధురవాడ : చంద్రంపాలెం ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రోడ్డు దాటేందుకు ఫుట్ వే బ్రిడ్జ్ నిర్మించాలని కోరుతూ జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారికి 7వ వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ వినతిపత్రం అందించారు. స్వతంత్రనగర్ బాపూజీ కాలనీలో నీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. మధురవాడ నుంచి స్టేడియం వరకు పాదచారుల మార్గంలో పై పలకలు విరిగి పోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. పార్క్ కాలనీ ప్రజలకు తాగునీరు, రహదారులు వంటి కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. వార్డు పరిధిలోని పలు కాలనీలో వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కిటకిటలాడిన సింహగిరి

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. గ్రామీణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామికి కోడె దూడలను సమర్పించి తొలి పావంచ వద్ద కొబ్బరికాయ కొట్టి కాలినడకన సింహగిరికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

రెండో చందనం అరగదీతకు సిద్ధం

ప్రజాశక్తి-సింహాచలం: వచ్చే పౌర్ణమి రోజున అప్పన్నకు రెండో విడత చందన సమర్పణ చేయనున్నారు. చందనం అరగదీతకు గంధం చెక్కలను శనివారం అధికారుల సమక్షంలో కొలతల ప్రకారం కోసి సిద్ధం చేశారు.

మైత్రి నగర్ పార్క్‌లో ఓపెన్ జిమ్

ప్రజాశక్తి-సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు పరిధి మైత్రినగర్ పార్కులో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌ను పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పీవీ నరసింహం పాల్గొన్నారు.

ఇంటర్ ప్రత్యేక తరగతులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఇంటర్ మొదటి, రెండో ఏడాది పరీక్షలు తప్పిన విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మే 1 నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.ఉమారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

కిడ్నీ బాధితున్ని ఆదుకోవాలి : సిపిఎం

కిడ్నీ బాధితుడిని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి వాంబేకాలనీకి చెందిన కిడ్నీ బాధితుడిని, అతని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఎం మధురవాడ జోన్ నాయకులు డిమాండ్‌చేశారు. కిడ్నీ బాధితుడిని, అతని కుటుంబాన్ని సిపిఎం జోన్ కమిటీ సభ్యులు శనివారం పరామర్శించారు. బాధితుడు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, బాధితుడు వినయ్‌కుమార్‌ను బెదిరించి మరీ కిడ్నీ తొలగించడం బాధాకరమన్నారు. కిడ్నీ మాఫియా బరితెగించి పేదలను, నిస్సహాయులను టార్గెట్ చేసి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. కిడ్నీ మాఫియా ముఠాపై ప్రభుత్వం, పోలీసులు, జిల్లా ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖలు కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు.

బాధితునిపై ఆధారపడి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఉన్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధితుడు ప్రస్తుతం తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నాడని, మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో జోన్ కార్యదర్శి డి.అప్పలరాజు, నాయకులు పి.రాజుకుమార్, డి.కొండమ్మ, బి.భారతి, కె.సుజాత తదితరులు ఉన్నారు.

తర్లువాడలో చిరుధాన్యాలపై అవగాహన

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం మండలం తర్లువాడ ఎస్‌సి కాలనీలో శనివారం చిరుధాన్యాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ, ప్రస్తుత 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడంతో వాటి సాగును ప్రోత్సహించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. చిరు ధాన్యాలు తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో పండించవచ్చన్నారు. ఈ పంటలను ఎక్కువ విస్తీర్ణంలో పండిస్తే ప్రభుత్వం కొనుగోలు చేసి అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకంలో పిల్లలకు ఆహారంగా అందించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యానికి చిరు ధాన్యాల ఆహారం చాలా మంచిదని తెలిపారు. ఈ సదస్సు లో వివిధ రకాల చిరు ధాన్యాల ప్రదర్శించటం జరిగింది. చిరు ధాన్యాల విత్తనాలను చిరు సంచుల రూపంలో పంపిణీ చేశారు. చిరు ధాన్యాల మిల్లింగ్ కోసం అధునాతన పరికరాలను అందుబాటులో తేవడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. బిందు సేద్యంపై ఎపిఎంఐపి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రహీం అవగాహనా కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ఏపీ సిఎన్ఎఫ్ డీపీడీ మోహనరావు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం, కూరగాయలు సాగు ద్వారా అధిక ధరలను పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంపై ప్రచురించిన కరపత్రాలను, పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి, ఉద్యానశాఖాధికారి మన్మధరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

ముగిసిన భద్రతా మాసోత్సవాలు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, చిప్పాడ దివీస్‌లో భద్రతా మాసోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కర్మాగారాల శాఖ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ వర్మ మాట్లాడుతూ, దివీస్‌లో అత్యున్నత ప్రమాణాలతో భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. దివీస్ డైరెక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ, భద్రతా ప్రమాణాలు నెలకొల్పేందుకు యాజమాన్యం ఏటా పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా కర్మాగార భద్రతపై ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.శివశంకరరెడ్డి, సంస్థ ఉపాధ్యక్షులు ఎస్.దేవేందర్‌రావు, ఎల్‌వి.రమణ, జనరల్ మేనేజర్లు కె.సుబ్బారావు, వైఎస్.కోటేశ్వరరావు, ఎంఎస్ఎన్.రావు, భద్రతా విభాగం అధికారులు చంద్రశేఖర్, ప్రసాద్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. భద్రతపై ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి.

నేరాలు ఘోరాలు

సముద్రంలో దిగి విద్యార్థి మృతి

ప్రజాశక్తి -మధురవాడ : సముద్ర స్థానానికి వెళ్లి విద్యార్థి మతి చెందినట్లు పిఎం.పాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. దీనికి సంబంధించి సిఐ వై.రామకృష్ణ కథనం ప్రకారం.. మధురవాడ శ్యామ్‌నగర్‌కు చెందిన రాముపాత్రని చరణ్ (16) ఏడుగురు మిత్రులతో కలిసి శనివారం మధ్యాహ్నం బీచ్‌లో స్థానానికి వెళ్లారు. సముద్రంలోకి వెళ్లిన చరణ్ మునిగి మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. బాలుడు ఇటీవల పదవ తరగతి పరీక్షలు రాసినట్టు తల్లి అలివేలు తండ్రి భాస్కర్ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

వాహనాల దగ్ధం కేసులో విచారణ

ప్రజాశక్తి -కంచరపాలెం : ఇటీవల జరిగిన వాహన దగ్ధం కేసులో ఎయిర్ పోర్టు పోలీసులు విచారణ సాగిస్తున్నారు. శనివారం పోలీసులు, క్లూస్‌టీమ్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని నమూనాలు సేకరించారు. స్థానికంగా వెల్డింగ్ పనులు చేస్తున్న షేక్ మదీనా వలి మంగళవారం రాత్రి విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనాన్ని ఇంటిముందు పార్క్ చేశాడు. బుధవారం వేకువ జామున సుమారు రెండు గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. గుర్తించిన స్థానికులు మంటలను అదుపు చేశారు. కాలనీలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తే ఒక వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పుపెట్టినట్లు రికార్డు అయి ఉంది. ఈ ఘటనలో సమీపంలోనే ఉన్న మరో రెండు ద్విచక్ర వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం సీసీ పుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ఘటన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఎయిర్ పోర్టు సిఐ బిఎండి.ప్రసాద్ నేతృత్వంలో ఎస్ఐ సుబేదా బేగం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సారా పులుపు ధ్వంసం

ప్రజాశక్తి -కొత్తకోట: రావికమతం మండలం ఆర్ కొత్తూరు గ్రామ సమీపంలో సరుగుడు తోటలో నాటు సారా తయారీకి సిద్ధం చేసిన సుమారు 22 డ్రమ్ములలో 2,500 లీటర్ల పులుపును ధ్వంసం చేసినట్టు కొత్తకోట ఎస్సై విభూషణరావు తెలిపారు. శనివారం నాలుగు గంటల సమయంలో అందిన ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి నాటు సారా పులుపును ధ్వంసం చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే లక్ష్యం : నాదెండ్ల

ప్రజాశక్తి-పద్మనాభం : కార్యకర్తల సంక్షేమమే పార్టీ లక్ష్యమని జనసేన రాష్ట్ర పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన సభ్యత్వమున్న మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన బొడ్డు పైడినాయుడు 2022 సెప్టెంబర్ 1వ తేదీన విద్యుత్ షాక్‌తో మృతిచెందడంతో పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు రూ.5 లక్షల చెక్కును మృతుడు తండ్రి సూరీడుకు శనివారం గ్రామసభ ఏర్పాటుచేసి అందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల జనసేన నాయకులు వి.శ్రీను, ఐనాడ శ్రీను, సురేష్ తదిరతులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు అనిల్ నీరుకొండ విద్యార్థులు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంగివలస అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎపి సిఎం కప్, రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ రెండో ఏడాది విద్యార్థి టి.వెంకటవిశ్వ, మొదటి ఏడాది విద్యార్థి ఆర్.మహతి ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరిని కళాశాలలో అభినందించారు.


బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

30 ఏళ్ల తర్వాత నిర్వాసితులకు న్యాయం

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన కర్ణవానిపాలెం, శనివాడ నిర్వాసితులకు 30 ఏళ్ల తర్వాత న్యాయం జరిగిందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. అగనంపూడి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రాష్ట్ర ప్రభుత్వ స్థలంలో నిర్వాసితులకు 107 గజాల చొప్పున 119 మందికి స్థలాలను కేటాయించారు. ఈ స్థలాలను నర్సింగరావు శనివారం పరిశీలించి మాట్లాడారు. నిర్వాసితులు ఈ స్థలాల కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్నారని తెలిపారు. వారికి సిఐటియు అండగా నిలబడి పోరాటంలో సహకరించిందన్నారు. సుదీర్ఘ పోరాటం అనంతరం విజయం సాధించిన నిర్వాసితులను అభినందించారు. వెంటనే ఇక్కడ ఆవాసాలను ఏర్పాటుచేసేందుకు కృషి చేయాలని సూచించారు. మరి కొంతకాలం తర్వాత ఎన్నికల హడావుడి ప్రారంభమవుతుందని, అప్పుడు పట్టించుకునే అధికారులు ఉండరని పేర్కొన్నారు. 30 ఏళ్ల క్రితం కేటాయించాల్సిన స్థలాలు ఇప్పుడు కేటాయించడం వల్ల వారికి అన్యాయం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

భూములను పరిశీలిస్తున్న సిహెచ్.నర్సింగరావు తదితరులు

అనధికార నిర్మాణం గోడలను తొలగిస్తున్న జివిఎంసి సిబ్బంది

అనధికార నిర్మాణం తొలగింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి జోన్ 3లోని 24, 23 వార్డుల పరిధి నక్కవానిపాలెంలో అనధికారికంగా నిర్మించిన 3వ అంతస్తులో గోడలను తొలగించినట్లు టిపిఎస్ తేజ తెలిపారు. 14, 15, 23, 24 ,25 వార్డులలో అనధికారికంగా గోడలకు అతికించిన పోస్టర్లను కూడా తొలగించినట్లు చెప్పారు. సుందరమైన నగరాన్ని పాడుచేస్తే తగిన జరిమానా వేయనున్నట్లు తెలిపారు. అనధికారికంగా నిర్మిస్తున్న భవనాలను గుర్తించి తొలగిస్తున్నట్లు చెప్పారు. భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేస్తే జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు. డంపింగ్‌యార్డులో భవన నిర్మాణ వ్యర్థాలను వేయాలని కోరారు.

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న వెంకన్న చౌదరి, దేవన్‌రెడ్డి

వాడేసిన వంట నూనెకు ఉచిత పెట్రోలు

ప్రజాశక్తి -గాజువాక, విశాఖ : పర్యావరణ సంరక్షణ నినాదంతో వాడేసిన వంట నూనెకు ఉచితంగా పెట్రోలు ఇస్తున్నట్లు షీలా నగర్ అనురాధ పెట్రోల్ బంక్ యాజమాన్య ప్రతినిధి వెంకన్న చౌదరి ప్రకటించారు. పెట్రోల్ బంకు వద్ద దీనికి సంబంధించిన బ్రోచర్‌ను శనివారం విడుదల చేశారు. వాడేసిన వంట నూనెను మహిళలు వంటిల్లు సింక్‌లో, డ్రైనేజీలో పోయటం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందన్నారు. ఒకసారి వేడిచేసిన వంట నూనెను మరలా వాడరాదని తెలిపారు. గాజువాక నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ, వాడేసిన ప్రతి లీటర్ నూనెకు ఉచితంగా రూ.20 పెట్రోలు ఇస్తూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. గాజువాక ఐలా చైర్మన్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, ఒకసారి వేడి చేసిన వంట నూనెను మరలా వాడరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అభిషేక్, లోకేష్ మిశ్రా, బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

కస్టమర్‌కు కారు తాళం అందజేస్తున్న శ్రీనివాస్ తదితరులు

మెరుగైన వాహనాలను అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి- గాజువాక : కస్టమర్లకు మెరుగైన వాహనాలను అందించడమే లక్ష్మీ హ్యుందాయ్ లక్ష్యమని సంస్థ సిఇఒ డాక్టర్ వి.శ్రీనివాస్ తెలిపారు. గాజువాకలోని జయలక్ష్మి ఆటోమేటిక్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంలో శనివారం హ్యుందాయ్ అయోనిక్ 5 మోడల్ పేరుతో వచ్చిన కొత్త కారును ఉప్పలపాటి రాజా కుటుంబం కొనుగోలు చేసింది. ఈ సందర్భంగా షో రూమ్‌లో జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ మోడల్ కారు తెలుగు రాష్ట్రాల్లో గాజువాక షోరూమ్ లోనే మొదటిసారిగా అమ్మకం చేసినట్లు తెలిపారు. సౌత్ రీజన్-2లో మొట్టమొదటిసారిగా ఈ కారును కస్టమర్‌కు అందిస్తున్నట్లు చెప్పారు. ఇది ఒక సారి ఛార్జింగ్ చేస్తే 631 కిలోమీటర్లు పయనిస్తుందని తెలిపారు. ఫ్రంట్ వెంటిలేషన్ సీట్లు కూడా ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా కస్టమర్లకు కారు తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె హాస్పిటల్ అధినేత డాక్టర్ కృష్ణమూర్తి, ఆఫీస్ సిబ్బంది, ఇతర కస్టమర్లు పాల్గొన్నారు.

ముగిసిన ఎక్స్‌పో

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆటోనగర్ డి బ్లాక్‌లో ఈ నెల 27 నుంచి 29 వ తేదీ వరకు జరిగిన ఇండస్ట్రియల్ కం బిజినెస్ ఎక్స్‌పో శనివారంతో ముగిసింది. ఫ్లోరిస్ క్రియేషన్ ఆధ్వర్యాన జరిగిన ఈ ఎక్స్‌పోకు పలు పరిశ్రమ యజమానులు వచ్చి ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. చివరి రోజు ఐలా చైర్మన్ రఘు, సెక్రెటరీ చీకటి సత్యనారాయణ, ఐలా మాజీ చైర్మన్ వై.సాంబశివరావు, శేషగిరిరావు పాల్గొని ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. ఎక్స్‌పో ప్రాముఖ్యతను వివరించారు.

కార్మిక సమస్యలపై రమణమూర్తి నిరంతర పోరాటం

ఉద్యోగ విరమణ సభలో మాట్లాడుతున్న కుమారమంగళం

ప్రజాశక్తి -ములగాడ : కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి ఎంవి.రమణమూర్తి అని జిల్లా పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కుమారమంగళం పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చెందిన ఎంవి.రమణమూర్తికి హిందుస్థాన్ షిప్‌యార్డు ఆవరణలో సన్మాన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కుమారమంగళం మాట్లాడుతూ, హిందూస్థాన్ షిప్‌యార్డులో సుమారు 36 సంవత్సరాలు పనిచేయడంతోపాటు కార్మికుల సమస్యలపై పోరాడారన్నారు. యునైటెడ్ ఫ్రంట్ యూనియన్‌లో అన్ని ట్రేడ్ యూనియన్లను ఐక్యపరుస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. సాధారణ కార్మికుల నుంచి అధికారుల వరకు అందరినీ మృదుస్వభావంతో పలుకరిస్తూ, అందరి సమస్యలనూ తన సమస్యగా భావించి పరిష్కరించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ షిప్‌యార్డు లేబర్ అండ్ స్టాఫ్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జానకిరామ్, అధ్యక్షులు బిఎస్ఎన్.రాజు, జనరల్ సెక్రెటరీ ప్రసాద్, తమ్మారావు హుస్సేన్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమర కళాకారుల శత జయంతి

ప్రజాశక్తి-సీతమ్మధార : అమర కళాకారుల శత జయంతితో పాటు మహాకవి శ్రీశ్రీ జయంతి ఉత్సవాలు ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యాన శనివారం పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. ప్రజా నాట్యమండలి అభ్యుదయ గేయాలాపనతో జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. అమర కళాకారులు సి.నాగభూషణం, విక్టరీ మధుసూధన రావు, పద్మశ్రీ అల్లు రామలింగయ్య చిత్ర పటాలకు అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.స్టాలిన్ మాట్లాడుతూ, ఎపి ప్రజానాట్యమండలి ఆవిర్భావం, అనంతరం నిర్వహించిన ఉద్యమ గేయాలపన తీరును వివరించారు. ప్రజానాట్యమండలి పునర్నిర్మాణంలో అల్లూరి రామలింగయ్య చేసిన కృషి మరువలేనిదన్నారు.

మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు మాట్లాడుతూ, నేడు ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత ప్రమాదంలో పడిందని, ప్రజానాట్యమండలి కళాకారుల కళల ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.చంద్రానాయక్, నాయకులు పి.నళిని, బి.శివ, కాండ్రేగుల సత్యంజనేయ, జి.కాసులరెడ్డి, కృష్ణన్న, అప్పన్న, స్వామి, జానకి రామ్, చిరంజీవి, దేవుడమ్మ పాల్గొన్నారు.

మేడే పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సీతంపేట, కైలాసపురం రహదారి జంక్షన్లలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు అక్కయ్యపాలెం జోన్ కార్యదర్శి ఎన్.ప్రకాశరావు మాట్లాడుతూ, మేడే ఉత్సవాలను విజయవంతంచేసేందుకు కార్మికులు, యూనియన్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు అప్పారావు, రాజు, ప్రభాకరరావు, గౌరీష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీలో మహంతి తదితరులు

కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి -గాజువాక : సిఎల్‌సి చర్చి అధినేత సుదీర్ మహంతి ఆర్థిక సహాయంతో శ్రీనగర్ చర్చిలో శనివారం పేదలకు 60 కుట్టు మిషన్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక లా అండ్ ఆర్డర్ ఎస్ఐ నజీర్, బీసీ కులాల నాయకులు పప్పు రాజారావు, ఎస్‌బిటి హోటల్ యజమాని రఫీ, మిస్సెస్ సుదీర్ మహంతి, అల్ఫ్రెడ్ మహంతి పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-వేపగుంట : తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు కోరారు. జివిఎంసి 94వ వార్డు నాయుడుతోటలోని ప్రైవేట్ కల్యాణ మండపంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వెళ్లి ఒటర్ లిస్టు పరిశీలించి, ఆధార్‌తో లింక్ అయిందో లేదో చూడాలని సూచించారు. వైసిపి అరాచకాలను ప్రజలకు తెలియజేసి టిడిపి గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

మేడే ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -గాజువాక : టిఎన్‌టియుసి ఆధ్వర్యాన లంకాగ్రౌండ్లో నిర్వహించే మేడే కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యాన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాసరావు, నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, టిఎన్‌టియుసి నాయకులు విళ్లా రామ్మోహన్‌కుమార్, నక్క లక్ష్మణరావు, కోరాయి నాగరాజు, నమ్మి సింహాద్రి, గొలగని వెంకన్న, కోయిలాడి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్' విజయోత్సవాలు

ప్రజాశక్తి -యంత్రాంగం

కంచరపాలెం : మర్రిపాలెం ఉడా లే-అవుట్‌లోని వైసిపి కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్ విజయోత్సవాన్ని శనివారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఎత్తున విశ్వసిస్తున్నారని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 85వేల కుటుంబాలకు గానూ 75 వేల కుటుంబాలకు కలిశామని తెలిపారు. ఇందులో 49వేల మిస్డు కాల్స్ వచ్చాయని పేర్కొన్నారు. ఈ మెగా పీపుల్స్ సర్వే ఫలితాలు ప్రతిపక్షాలకు షాక్ కొట్టినట్లయిదన్నారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.కృష్ణ (ఆల్ఫా కృష్ణ), ముర్రువాణి నానాజీ, కలిదిండి భద్రీనాథ్, బాకి శ్యాం కుమార్ రెడ్డి, వి.గోవింద్, పూడి మల్లేశ్వరరావు, పీలా మాధవి తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : 'జగనన్నే మా భవిష్యత్తు' మెగా పీపుల్స్ సర్వే విజయవంతం అయిన శుభసందర్భంగా ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి ధర్మానగర్‌లోని వైఎస్‌ఆర్ విగ్రహం వరకు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ఆధ్వర్యాన బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా వైఎస్‌ఆర్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులపై 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ద్వారా మెగా పీపుల్ సర్వే చేపట్టినట్లు తెలిపారు. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేశారని, అన్ని కుటుంబాల నుంచి అపూర్వమైన స్పందన వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కటుమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, కంపా హనుక్, అల్లు శంకరరావు, బర్కత్ అలి, కె.అనీల్ కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతిశ్రీనివాస్, పెద్దిశెట్టి ఉషశ్రీ, కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని, కెవిఎన్ శశికళ, సేనాపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న కెకె.రాజు తదితరులు

సచివాలయ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

కలెక్టరేట్ వద్ద ఏపి జెఎసి అమరావతి ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి

ప్రభుత్వం నియమించిన గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏపీ జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు, కోశాధికారి వివి శ్రీనివాసరావు, జేఏసీ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్ఎస్ వివిఎస్ నాయుడు, కార్యదర్శి లోవరాజు, కేజీబీవీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు దేవి, గ్రామ వార్డు సచివాలయ యూనియన్ జిల్లా అధ్యక్షులు దిలీప్ కుమార్, ఏఐటియూసీ నాయకులు కోన లక్ష్మణ మాట్లాడారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం రెండేళ్ల ప్రొబేషన్ పీరియడ్ పెట్టిందని, ప్రొబేషన్ పీరియడ్ దాటి 9 నెలలు అయినా తమను రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే 9 నెల ఎరియర్స్ చెల్లించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్నట్టే తమకు కూడా సెలవులు ప్రకటించిన ఆచరణలో లేదన్నారు. డిజిటల్ అసిస్టెంట్లపై పని ఒత్తిడి పెరిగిందని, ఏపీజీఎల్ఐ ఇన్సూరెన్స్ బాండ్లు తక్షణమే ఇప్పించాలని, అన్ని రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు.

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఏపి జెఎసి అమరావతి నాయకులు

మళ్ల సత్యనారాయణకు నివాళులర్పిస్తున్న రవి తదితరులు

మళ్ల సత్యనారాయణ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి -అనకాపల్లి

సిపిఎం, సిఐటియు సీనియర్ నాయకులు మళ్ల సత్యనారాయణ సేవలు మరువలేనివని, కార్మిక సంక్షేమానికి, వారి హక్కుల కోసం పోరాడరని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పలక యశోద రవి అన్నారు. అనకాపల్లి గాంధీ మార్కెట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం మళ్ల సత్యనారాయణ సంతాప సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యశోద రవి మాట్లాడుతూ మళ్ల సత్యనారాయణ 14 కార్మిక సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్మిక వర్గానికి ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. ముందుగా మళ్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పెంటకోట వెంకట శివ అప్పారావు, కోశాధికారి పొలిమేర శివ అప్పారావు, డైరెక్టర్లు పొలిమేర వెంకటరావు, కాండ్రేగుల కూర్మ, కొణతాల కోటేశ్వరరావు, పిళ్లా సత్యనారాయణ, పెంటకోట త్రినాధరావు, ఆడారి రమణారావు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు చూపుతున్న విద్యార్థులు

చిత్రలేఖనంలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

- 7 బంగారు, 7 రజత పతకాలు కైవసం

ప్రజాశక్తి- సబ్బవరం

విజయవాడ డ్రీమ్ యంగ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారు. నేషనల్ బాల చిత్రకళ అవార్డు, ఏడు బంగారు పతకాలు, ఏడు రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విజేతలను జిల్లా గురుకులాల సమన్వయ అధికారి ఎస్.రూపవతి, పాఠశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమార్ శనివారం అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆర్ట్స్‌లో ప్రతిభను కనబర్చడం అభినందనీయమని, భవిష్యత్‌లో రాణించాలని కోరారు. పతకాలు సాధించిన విద్యార్థుల ప్రతిభను ప్రశంసించి బహుమతులు అందజేశారు. శిక్షణ ఇచ్చిన ఆర్ట్స్ టీచర్ జి.అర్జునరావును ప్రత్యేకంగా అభినందించారు.

వీరుయాదవ్‌కు కొణతాల అభినందనలు

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లా వికలాంగుల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యునిగా ఎంపికైన విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పాత్రపల్లి వీరు యాదవ్‌ను మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వీరు యాదవ్ వికలాంగుడైనా మొక్కవోని మనోధైర్యంతో వికలాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

రుషిల్ ముఠా కార్మికులకు ఒప్పంద పత్రం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : రుషిల్ డెకార్ ప్లైవుడ్ పరిశ్రమలో పనిచేస్తున్న ముఠా కార్మికులకు పాత పద్ధతిలో కూలి చెల్లింపునకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పంద పత్రాన్ని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సువర్ణ చేతుల మీదుగా ముఠా కార్మికులకు శనివారం అందజేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముఠా కార్మికులకు పాత పద్ధతిలో పనులు కూలి రేట్లు ఇవ్వాలని తయారు చేసిన ఒప్పంద పత్రాన్ని పరిశ్రమ పిఆర్వో శ్రీనివాసరావు ముఠా కార్మికులు మధ్య కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని అందరి సమక్షంలో పత్రాలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బాలకృష్ణ, పరిశ్రమ హెచ్ఆర్ నాగేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ముఠా కార్మికులు సత్తిబాబు, చొప్ప వెంకన్న, సూరిబాబు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రం అందజేస్తున్న అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సువర్ణ

డిఎస్‌పిగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- పరవాడ

పరవాడ డిఎస్‌పిగా కూనపురెడ్డి వెంకట సత్యనారాయణ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా దిశా మహిళా పోలీస్ డిఎస్పీగా, జంగారెడ్డి గూడెం ఇన్‌ఛార్జి ఎస్డీ డిపిఐగా పని చేస్తున్న ఆయన్ను రాష్ట్ర ప్రభుత్వ పరవాడ డిఎస్‌పిగా బదిలీ చేసింది. వెంకట సత్యనారాయణ స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, పేరంపాలెం. విద్యాభ్యాసం అంత వీరవాసరంలోనే జరిగింది. 1991లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైనా ఆయన 15 ఏళ్ల పాటు ఆ బాధ్యతల్లో తూర్పు గోదావరి జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో పని చేశారు. తరువాత సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ పొందారు. అనంతరం డిఎస్‌పిగా ఉద్యోగోన్నతి పొంది కాకినాడ, రాజమహేంద్రవరంలో పని చేశారు. 2020 నవంబర్‌లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో దిశా డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విభజన అనంతరం ఏలూరు, భీమవరం జిల్లాల దిశా డిఎస్‌పిగా బాధ్యత నిర్వహిస్తు జంగారెడ్డిగూడెం ఎస్‌డిపిఐగా కూడా విధులు నిర్వర్తించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 87 పోక్సో కేసులను దర్యాప్తు చేయడం జరిగింది.

బాధ్యతలు స్వీకరిస్తున్న సత్యనారాయణ

సమాజానికి ఉపయోగపడేలా పిల్లలను పెంచాలి

యుకెజి స్నాతకోత్సవంలో పట్టాలతో చిన్నారులు

ప్రజాశక్తి-కె.కోటపాడు

పిల్లలే మన ఆస్తి అని, వారిని సమాజానికి ఉపయోగపడే ఆస్తిగా పెంచాలని పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. స్థానిక అయ్యన్న స్కూల్లో శనివారం యుకెజి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు తొలి గురువులైన తల్లిదండ్రులు ఆదిశంకరాచార్యులవారి తల్లిదండ్రులలాంటి త్యాగనిరితిని కలిగి ఉండాలన్నారు. ఎంత కాలం జీవించామని కాకుండా ఎంత బాగా బతికామన్నదే ముఖ్యమన్నారు. డాక్టరు అంబేద్కర్ చెప్పినట్టుగా గొప్పగా జీవించాలన్నారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మాలిని మాట్లాడుతూ విలువైన బాల్యం పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రేపటి పౌరులైన నేటి బాలలు భవిష్యత్‌లో ఎలాంటి మానసిక దౌర్బల్యానికి గురికాకుండా వారితో స్నేహ పూర్వక వాతావరణంలో మెలగాలని సూచించారు. అందుబాటు ఫీజులతో పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాసీంను అభినందించారు. అనంతరం యుకెజి చిన్నారులకు పట్టాలను ప్రదానం చేశారు. ఎలిమెంటరీ, హైస్కూల్ విద్యార్థులలో పలు విభాగాలలో ఉత్తమ విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ హరీష్, ఉపాధ్యాయులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన జగన్

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన ఘనత జగన్ రెడ్డికే దక్కిందని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను అమ్మేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జగన్ రెడ్డికి ప్రజాస్వామ్య వ్యవస్థలపై విలువ లేదన్నారు. తన సొంత తల్లి చెల్లికి కూడా జగన్‌పై నమ్మకం లేదని, అయినా నువ్వే మా నమ్మకం అంటూ స్టిక్కర్లను అంటించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తన చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్య కేసులో ఏపీ పోలీసులపై జగన్ రెడ్డికి నమ్మకం లేదని, అందుకే మొదట సిబిఐ విచారణ కావాలని, వైసిపి అధికారంలోకి వచ్చాక వద్దని చెప్పారన్నారు. రైతాంగం కోసం ధరల స్థిరీకరణ నిధులు కేటాయిస్తామని చెప్పి నాలుగేళ్లయిన కేటాయించకపోవడం మడమ తిప్పినట్టు కాదా అని ప్రశ్నించారు. సమావేశంలో టిడిపి నాయకులు లాలం కాశీనాయుడు, బండి సన్నిధి దేవుడు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చందు

ప్రజాశక్తి -అనకాపల్లి : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాండ్రేగుల చందును నియమిస్తూ శనివారం సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్లో హాలో బిసి చలో కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి తగిన కార్యాచరణ చేపట్టాలని కోరారు. కాండ్రేగుల చందు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించిన కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గ నరేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, బీసీల హక్కుల సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా చందును పలువురు అభినందించారు.

కాండ్రేగుల చందును సత్కరిస్తున్న కృష్ణయ్య

పిల్లల ప్రగతిని అడిగి తెలుసుకోవాలి

ప్రజాశక్తి- సబ్బవరం : తల్లిదండ్రులు నెలలో ఒక రోజు పాఠశాలను సందర్శించి తమ పిల్లల ప్రగతిని తరగతి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని ఎంఇఒ ఎస్.అప్పలరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యా శాఖాధికారి ఆదేశాల మేరకు పేరెంట్స్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తుందని తెలిపారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరు ముద్ద, అమ్మ ఒడి, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ టాబ్స్ వంటివి అందిస్తుందని చెప్పారు. ప్రతి తల్లిదండ్రులు తమపిల్లలను గమనిస్తూ, వారితో మాట్లాడాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎం సిహెచ్.చిన్నమ్మాయి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపురం డ్యామ్‌ను చూపుతున్న పీలా గోవింద

సాగునీటి ప్రాజెక్టులకు మరమ్మతులు చేయకుంటే ఉద్యమం

ప్రజాశక్తి- కశింకోట : గ్రోయిన్లు, ఆనకట్టలు, డ్యామ్‌లకు మరమ్మతులు చేయకుంటే ఉద్యమిస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలోని నరసాపురం డ్యాం వద్ద ఆయన శనివారం సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ టిడిపి హయాంలో మండలంలోని నరసాపురం డ్యాంను రూ.17కోట్లతో ఆధునికీకరించామని తెలిపారు. ఇప్పుడు మంత్రి గుడివాడ అమర్నాథ్ కనీసం డ్యాంకు మరమ్మతులు కూడా చేయించడం లేదని విమర్శించారు. అమర్నాథ్‌కు ప్యాకేజీలపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదని ఎద్దేవా చేశారు. వేలాది మంది రైతుల కన్నీళ్లు మంత్రి అమర్నాథ్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. రైతుల సమస్యలు పరిష్కారించకపోతే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేయాలని, గ్రోయిన్లు, ఆనకట్టలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు.

నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని బుచ్చయ్యపేట గ్రామంలో శనివారం వైయస్సార్ కంటి వెలుగు మూడవ దశ కార్యక్రమంలో భాగంగా రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఆకుకూరలను అధికంగా తీసుకోవడం ద్వారా కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా 220 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. 15 మందికి శస్త్ర చికిత్స అవసరమని, 40 మంది రోగులకు కంటి అద్దాలను అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో సర్పంచులు పెద్దడ నాయుడు బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కళ్లద్దాల పంపిణీ

అనకాపల్లి : డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తుమ్మపాల గ్రామ సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు అన్నారు. గుండాలు వీధి ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన వైయస్సార్ కంటి వెలుగు పథకంలో ఆపరేషన్లు చేసుకున్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు రాజీవ్, వార్డు మెంబర్లు ఏ సత్యనారాయణ, తర్ర సత్యరావు, ఎన్నంశెట్టి రామారావు, సిహెచ్‌ఓ శారద, ఎన్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ భారతి, వై భాను తదితరులు పాల్గొన్నారు.

మందుల పిచికారీకి కిసాన్ డ్రోన్

ప్రజాశక్తి- దేవరాపల్లి : వ్యవసాయానికి పురుగు మందులు, గడ్డి మందులు, నీటిలో కరిగే ఎరువులు పిచికారీ చేయడానికి కిసాన్ డ్రోన్ చాలా ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి వై.కాంతమ్మ తెలిపారు. మండలంలోని తారువ ఆర్‌బికే కేంద్రంలో శనివారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ఎకరం పొలంలో 10 నిమిషాలలో, ఒక గంటకు 5 నుండి 6 ఎకరాల్లో పిచికారీ చేయవచ్చని తెలపారు. డ్రోన్ ఖరీదు రూ.10 లక్షలు కాగా, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ 40 శాతం 4 లక్షలు, బ్యాంకు రుణం శాతం రూ.5లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. 5 సభ్యులతో కూడిన గ్రూప్ ఏర్పాటు చేసుకొని గ్రూపు ద్వారా తీసుకోవాలని సూచించారు. అలాగే వరి కోత, నూర్పిడి యంత్రం రూ.23 లక్షల నుండి రూ.32 లక్షల వరకు ఉందని, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూ.8.80 లక్షలు, బ్యాంకు రుణం 50శాతం రాయితీ ఇస్తుందని చెప్పారు.

మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి కాంతమ్మ

వృద్ధురాలి పింఛను కోత

మంచంపై బాధిత వృద్ధురాలు సన్నమ్మ

- రెండున్నరేళ్లగా నిలిచిపోయిన వైనం
- ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితురాలు

ప్రజాశక్తి -బుచ్చయ్య పేట

ఈ ఫొటోలో కనిపిస్తున్న వృద్ధురాలు పేరు తేగాడ సన్నమ్మ, బుచ్చయ్యపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన ఆమె వయస్సు సుమారు 90 ఏళ్లు ఉంటుంది. ఏన్నో ఏళ్లుగా వృద్ధాప్య పింఛను పొందుతున్న సన్నమ్మకు రెండున్నర సంవత్సరాలుగా పింఛను నిలిచిపోయింది.

తేగాడ సన్నమ్మకు నలుగురు కుమారులు రామునాయుడు, కోటేశ్వరరావు, పరదేశినాయుడు, మోదినాయుడు, కుమార్తె పార్వతమ్మ ఉన్నారు. వారు సైతం వృద్ధాప్యంలో ఉన్నారు. వీరంతా ఎవరికి వారు వేర్వేరుగా జీవిస్తున్నారు. పెద్ద కుమారుడు రామునాయుడు (70 ఏళ్లు)కు వృద్ధాప్య పింఛను, రెండో కుమారుడు కోటేశ్వరరావు (68)కు వికలాంగు పింఛను వస్తుంది. కుమార్తె పర్రే పార్వతమ్మ (65)ను భర్త విడిచిపెట్టడంతో తల్లి సన్నమ్మతో కలిసి ఉంటుంది. గతంలో ఇద్దరికీ పింఛన్లు వచ్చేవి. అయితే తల్లీ కూతురు ఇద్దరూ ఒకే రేషన్ కార్డులో ఉండడంతో రెండున్నరేళ్ల క్రితం తల్లి సన్నమ్మకు ప్రభుత్వం పింఛను నిలిపివేసింది. దీంతో వయోభారంతో సన్నమ్మ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ దృష్టి సన్నమ్మ పింఛను విషయాన్ని గ్రామస్తులు తీసుకెళ్లగా, త్వరలోనే పింఛను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆ వెంటనే సన్నమ్మకు పింఛను మంజూరుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాని నేటికీ వృద్ధురాలికి పింఛను పునరుద్ధరణ కాలేదు. వయస్సు పైబడి సరిగా నడవలేక, తినడానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సన్నమ్మ తనకు పింఛను ఇప్పించండి అయ్యా అంటూ గ్రామానికి ఎవరొచ్చినా ప్రాధేయపడుతుంది.

పింఛను తొలగించడం దారుణం : టిడిపి

వృద్ధురాలి పింఛను తొలగించడం దారుణమని టిడిపి చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను పునరుద్ధరించి బకాయిలతో సహా చెల్లిస్తామని చెప్పారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామానికి వెళ్లి తాతాయ్యబాబు దృష్టికి వృద్ధురాలి సన్నమ్మ పింఛను సమస్య వచ్చింది. ఈ సందర్భంగా సన్నమ్మ టిడిపి నాయకులు ముందు బోరని వినిపిస్తూ తన బాధలను చెప్పుకుంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని, ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయింది. దీనికి స్పందించిన తాతయ్యబాబు ఈ సమస్యపై అధికారులు దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి- వడ్డాది

బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట, ఎల్బీపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వేసవి ఎండలు మండుతున్న నేపథ్యంలో ఆయన ఉదయం ఆరుగంటలకే గ్రామానికి చేరుకుని, ఇంటింటికి వెళ్లి గత నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని కరపత్రాల రూపంలో వివరించారు. సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. ఉమ్మడి కుటుంబంలో ఉన్నవారికి ఇల్లులు కావాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని పలువురు కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి దొండా రాంబాబు, నాయకులు కె.అచ్చం నాయుడు, దొండా నారాయణ మూర్తి, సాయం రమేష్. సర్పంచులు మెరుగు కుమారి బాబురావు, తమరాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అచ్చుతాపురం : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మోటూరు పాలెం, కొల్లివాని కొంపలు, గురజా పాలెం, నక్కపాలెం, దెబ్బపాలెం గ్రామాలలో ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ, వైసిపి నాయకులు దేశంశెట్టి శంకర్రావు, వడిసెల శ్రీనివాసరావు, రాజాన విజయ్, అడిగర్ల దేవుడు, కోన బుజ్జి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

లోకోస్ యాప్‌పై శిక్షణ

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండల మహిళా సమాఖ్య వెలుగు కార్యాలయంలో 47 మంది విఒఎలకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ద్వారా లోకోస్ యాప్‌పై రెండో రోజు శిక్షణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎమ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఉన్న మొబైల్ బూకీపింగ్ అనే యాప్ స్థానంలో లోకోస్ యాప్ తీసుకొచ్చినట్లు చెప్పారు. భవిష్యత్‌లో స్వయం సహాయక సంఘాల్లో జరిగే ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత సభ్యులు వివరాలు, పొదుపులు, అప్పులు, వారి జీవనోపాధి, స్థితిగతులు, ఆదాయాభివృద్ధి ఇందులో పొందుపర్చనున్నట్లు చెప్పారు. ఎల్‌సి శ్రీనివాసరావు, విఓఏలు, మండల సమాఖ్య అధ్యక్షులు కె అరుణ, లక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టానికి పాతర

ప్రజాశక్తి- దేవరాపల్లి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాతరేస్తుందని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన దేవరాపల్లిలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. పేదరిక నిర్మూలనకు, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఉపాధి హామీ చట్టాన్ని తెస్తే నేడు మోడీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడం దారుణమన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా కనీస కూలి రూ.600, ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని కోరారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న సేల్స్‌మ్యాన్ అరెస్టు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : ప్రభుత్వ మద్యం దుకాణంలో పనిచేస్తూ అక్రమంగా మధ్యాహ్నం తరలిస్తూ 110 మద్యం సీసాలతో పట్టుబడిన సేల్స్ మాన్ ను బుచ్చయ్యపేట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. స్థానిక ఎస్సై కుమారస్వామి కథనం ప్రకారం... మండలంలోని వడ్డాది ప్రభుత్వ మద్యం దుకాణంలో వడ్డాది గ్రామానికి చెందిన కొల్లిమల్ల మహేష్ పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి మద్యం సీసాలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు నాలుగు రోడ్ల కూడలిలో అదనపు ఎస్సై సింహాచలం నాయుడు తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సమయంలో మద్యం దుకాణం సేల్స్‌మెన్ మహేష్ స్కూటీపై మద్యం సీసాలను తరలిస్తూ పట్టుబడ్డాడు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని, మహేష్‌ను అరెస్టు చేసి, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కుమారస్వామి శనివారం తెలిపారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ జి జయ బాబు ఆధ్వర్యంలో మెమెంటోలతో సత్కరించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, ఇంటర్ ద్వితీయ డిగ్రీ మొదటి సంవత్సరానికి ఫీజు రాయితీలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కొల్లూరు ఎస్ఎన్.మంగరాజు, అధ్యక్షులు దాడి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వరరావు, సూపరింటెండెంట్ అనురాధ, ఇంటర్ కమిటీ సభ్యులు కెప్టెన్ జగదీష్, లెఫ్టినెంట్ మూర్తి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పంచాయతీ పరిధి వంతువానిపాలెం, చింతలపూడి గ్రామాల్లో శనివారం దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఎస్ లలిత ఆధ్వర్యాన వైద్య శిబిరం నిర్వహించి 50 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్య సిబ్బంది కృష్ణ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక గౌరీశ్వర ఆలయం వద్ద నూతనంగా ప్రహరీ నిర్మాణానికి అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బీసెట్టి సత్యవతి, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తమ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో చైతన్య, శివాలయం కమిటీ చైర్మన్ బి సత్యనారాయణ, పిఆర్‌డి ప్రసాద్, పంచాయతీ ఈవో నారాయణ రావు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను, వైసిపి నాయకులు బి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ కుమారి ఈశ్వరరావు, ఓరుగంటి నెహ్రూ, పల్ల నర్సింగ్‌రావు, దేవరాపల్లి సత్య, అల్లాడ భవాని తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : మండలంలోని నాగులాపల్లి గ్రామ మెయిన్ రోడ్డులో పాల కేంద్రం వద్ద శనివారం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల శారదానదిలో ఈతకు వెళ్లి మృతి చెందిన గ్రామానికి చెందిన విద్యార్థులు పొలమరశెట్టి భాను, కర్రి సంపత్ జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బాటసారులకు, వాహనదారులకు, ఆటోలలో ప్రయాణికులకు ఈ సందర్భంగా మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షుడు దొడ్డి బుజ్జి, ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, సింగరాజు, పెతకంశెట్టి రాజునాయుడు, పొలమరశెట్టి నాగు, మళ్ల కాళేశ్వరరావు, నూకరమణ, నూకాలయ్య, భీశెట్టి కోటేశ్వరరావు, మళ్ల సూరి అప్పారావు, శరగడం జగన్మోహనరావు, బొడ్డేడ మూర్తి, మళ్ల భాస్కరరావు, పెద్ద ఎత్తున యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

గృహ నిర్మాణ శాఖలో అవినీతి

-ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వసూళ్లు
- మండల సమావేశంలో నిలదీసిన సభ్యులు

ప్రజాశక్తి -నక్కపల్లి: జగనన్న కాలనీలో పేదలు గృహాలు నిర్మించుకుంటే లబ్ధిదారులకు పేమెంట్లు చెల్లించేందుకు గృహ నిర్మాణ శాఖలో లంచాలు డిమాండ్ చేస్తున్నారని న్యాయంపూడి ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వేంపాడు ఎంపీటీసీ సభ్యులు కుంచె మధు ఆరోపించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. హౌసింగ్ ఏఈ రాజు జగనన్న లేఅవుట్ లలో చేపడుతున్న గృహ నిర్మాణాలకు సంబంధించిన వివరాలను సభ్యులకు తెలియజేశారు. మండలంలో పలు గ్రామాల్లో లేఅవుట్ సమస్యల కారణంగా ఆయా గ్రామాల్లో గృహ నిర్మాణాలు ప్రారంభం కాలేదన్నారు. ఆవాస్ ప్లస్ కింద 254 గృహాలు మంజూరు అయినట్లు తెలిపారు. లబ్ధిదారులకు సకాలంలో పేమెంట్లు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. లబ్ధిదారులకు పేమెంట్ చెల్లించే విషయంలో లంచాలు ఎందుకు తీసుకుంటున్నారని ఏఈ రాజును ఎంపీటీసీ సభ్యులు గోవిందరావు నిలదీశారు. గ్రామాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అవినీతి జరుగుతుందని ఆరోపించారు.

ఈ మేరకు ఏఈ రాజు మాట్లాడుతూ, నిర్మాణ శాఖలో ఎవ్వరూ లంచాలు తీసుకోలేదని స్పష్టం చేశారు. ఎవరైనా లంచం తీసుకున్నట్లు సమాచారం ఇస్తే చర్యలు చేపడతామన్నారు. సిహెచ్ లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలో తిప్పలవాని చెరువు గట్టు మట్టిని రాత్రి సమయంలో ట్రాక్టర్లతో అక్రమంగా తరలించిపోతున్నారని, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చినతీనార్ల ఎంపీటీసీ సభ్యులు వాసుపల్లి అప్పలస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తరలింపు విషయంలో చినతీనార్ల సర్పంచ్ ముసలయ్య, ఎంపీటీసీ సభ్యులు అప్పలస్వామి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మిగిలిన సభ్యులు శాంతింప చేశారు. తహశీల్దార్ నీరజ మాట్లాడుతూ, మట్టిని అక్రమంగా తరలించే అధికారం ఎవరికి లేదని, తరలిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. బోదుగల్లం సర్పంచ్ మున్నిషా మాట్లాడుతూ, గ్రామంలో గ్రామకంఠం భూమిని ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, జడ్పిటిసి సభ్యులు గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఎఇని నిలదీస్తున్న సభ్యులు

రైతులకు రాయితీపై పనిముట్లు

ప్రజాశక్తి- నక్కపల్లి: డాక్టర్ వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం కింద రైతులకు 40 శాతం రాయితీపై పనిముట్లు అందజేసినట్లు వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తెలిపారు. శనివారం వివిధ రైతు భరోసా కేంద్రాల వద్ద కస్టమ్ హైరింగ్ సెంటర్స్ ద్వారా ఆరు గ్రామాలలో ట్రాక్టర్, రోటోవేటర్స్, స్ప్రేయర్స్ సుమారు రూ.3.5 లక్షల సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ, మండలంలో సుమారుగా 14575 మంది పిఎం కిసాన్ లబ్ధిదారులు జాబితాలో వుండగా 1750 మంది రైతులు ఈకేవైసీ నమోదు చేయించుకోలేదన్నారు. లబ్ధి పొందాలంటే వెంటనే ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ అధికారి డి ప్రసాద్, ఆర్‌బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఇస్తున్న ఎఒ

పోషకాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కొత్తకోట: క్షయ వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కిట్ల ను సద్వినియోగించుకోవాలని కొత్తకోట పిహెచ్‌సి వైద్యాధికారిణి రజని నవాచించారు. కొత్తకోట పి హెచ్‌సి పరిధిలో టీబీ మందులు వాడుతున్న రోగులకు పోషకాహర కిట్లను శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ రోగులు క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిస్థాయిలో తగ్గుముఖం పడుతుందన్నారు. పి హెచ్‌సి పరిధిలో టిబి మందులు వాడే 21 మంది రోగులకు ఒక్కక్కరికి పోషకాహర కిట్లను అందజేశారు.

కిట్‌ను ఇస్తున్న వైద్యాధికారి

కలెక్టర్ ఆకస్మిక పర్యటన

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: మండలంలోని కొరుప్రోలు గ్రామంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆకస్మిక పర్యటన చేపట్టారు. శనివారం ఉదయం కొరుప్రోలు గ్రామంలో జగనన్న కాలనీలో పర్యటించిన ఆయన మౌళిక వసతుల కల్పనపై ఆరా తీశారు. తాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి వాటిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లను, వంటగదిని పరిశీలించారు. గ్రామంలోని ఆయుర్వేద వెల్ నెస్ సెంటర్, ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఊర చెరువుకు రాతి కట్టు నిర్మించి, మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీరామచంద్రమూర్తి, ఇంఛార్జ్ తహశీల్ధారు శ్యామ్ కుమార్, గ్రామ సర్పంచ్ కొరపాటి గోపాలం, పిఏసిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్ అధికారులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

వేధింపులపై ఫిర్యాదు

ప్రజాశక్తి -మాడుగుల: గ్రామ దేవత పండగ పేరుతో మైనారిటీలను వేధిస్తున్నారని మాడుగుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు అయ్యింది. ప్రధాన ఫిర్యాదు దారుడు శిరగం చెల్లివాబు వివరాల మేరకు...మాడుగుల పంచాయతీ పరిధిలోని ఎం.గదబూరంలో భూలోకమ్మ పండగ పేరుతో నిర్వాహకులు రూ.2 వేల చొప్పున చందా అడిగారని, తాము చర్చికి వెళుతున్నామని, ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే అని చెప్పినా వినకుండా దౌర్జన్యంగా చందాలు అడిగారని తెలిపారు. దీంతో, తప్పని పరిస్థితుల్లో 2 వేలు చెల్లిస్తే 4 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు చందా ఇవ్వక పోవడంతో గ్రామస్తులు వీరి ప్రోద్బలంతో మంచినీరు అందకుండా చేస్తున్నారని, పైపుల వద్ద 15 కుటుంబాలకు చెందిన వారి బిందెలు విసిరేస్తున్నారని తెలిపారు. తమపై దౌర్జన్యం చేస్తున్నారని, శుక్రవారం తన కుమార్తె లక్ష్మిపై దాడి చేసి గాయ పరుచారని తెలిపారు. ఈ సంఘటనపై తమకు న్యాయం చేయాలని కోరారు.

ఫిర్యాదు చేసిన బాధితులు

స్థల ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కోటవురట్ల: ఎండపల్లి గ్రామంలో జగనన్న కాలనీ ఇళ్ల కోసం కేటాయించిన స్థలం సమీపంలో అనధికారిక లేఅవుట్ దారులు ఆక్రమించుకున్నారని గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ గొర్ల అప్పలనాయుడు శనివారం తహసిల్దార్ జానకమ్మకు ఫిర్యాదు చేశారు, స్పందించిన ఆమె తక్షణమే పరిశీలించాలని ఆర్ఐ ఉర్ధవరావుకు సూచించగా ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఆక్రమణకు గురైన స్థలం కొండపోడు భూమిగా గుర్తించడంతో పాటు ఆ స్థలం జగనన్న కాలనీకి కేటాయించిందన్నారు. సమగ్ర విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు.

గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని సీతంపాలెం గ్రామానికి చెందిన చెందిన కోటబోయిన శ్రీను(30) విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ శిరీష తెలిపారు . నక్కపల్లి పెట్రోల్ బంక్ లో శ్రీను పని చేస్తున్నాడు. ఈనెల 20న బైక్ పై డ్యూటీకి వస్తుండగా మనబాలవానిపాలెం జాతీయ రహదారిపై వెనుక నుండి వచ్చిన బైక్ ఢీకొట్టడంతో శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు .స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్సను అందించి, మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భార్య వరలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది .

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి -నక్కపల్లి: ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం ప్రతీ ఏటా నిర్వహించే నవోదయ ఎంట్రన్స్ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల విద్యార్థులు పరీక్ష రాశారు. ఛీఫ్ సూపరింటెండెంట్ బి.వి.సుబ్రహ్మణ్యబాబు పర్యవేక్షించారు .

ఎమ్మెల్యే గణేష్‌కు సన్మానం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం నుండి కృష్ణదేవిపేట అరిలోవ రోడ్డుకు అడ్డంకులు తొలగి పోయాయని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న ఈ రోడ్డుకు ఎట్టకేలకు అడ్డంకులు తొలగి పోయాయని, రూ.46 లక్షలు విడుదల అయ్యాయన్నారు. ఈ సందర్భంగా గొలుగొండ మండల నాయకులు ఎమ్మెల్యే ఇంటి వద్ద ఆయనను అభినందించి కృత్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గిరిబాబు, పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, అధికార ప్రతినిధి జక్కు నాయుడు, సచివాలయ కన్వీనర్ కొరుప్రోలు పాణి శాంతారాం పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు

రోడ్డు విస్తరణకు సహకరించాలి

మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-కొత్తకోట: మేజర్ పంచాయతీ కొత్తకోటలో రోడ్డు విస్తరణకు గ్రామస్తులు సహకరించాలని రావికమతం తహసిల్దార్ మహేశ్వరరావు, ఆర్ అండ్‌బి శాఖ నర్సీపట్నం డివిజన్ జెఈ జయరాజ్ కోరారు.

కొత్తకోట పంచాయతీ కార్యాలయంలో శనివారం రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖ, పోలీస్, జలవనుల శాఖ అధికారులతో పాటు గ్రామ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల విస్తరణతో అభివద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసిందని అందులో భాగంగా చోడవరం నియోజకవర్గంలో రోలుగుంట మండలం యలం.కాయలపాలెం నుంచి బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్టు గ్రామం వరకు రోడ్డు విస్తరణ పనులు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కొత్తకోట గ్రామంలో ఆర్‌అండ్‌బి శాఖకు చెందిన స్థలాన్ని గుర్తించి విస్తరణ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు గ్రామ మెయిన్ రోడ్‌లో గత కొన్నాళ్లుగా ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించి రోడ్డు విస్తరణకు సహకరించాలని వారు కోరారు. తొలి దశలో సమగ్ర సర్వే నిర్వహించి మార్కింగ్ చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. అనంతరం ఆక్రమణదారులకు స్వచ్ఛందంగా తొలగించేందుకు వీలుగా తగు సమయం ఇస్తామన్నారు. ఆర్‌అండ్‌బి శాఖకు చెందిన స్థలాన్ని గుర్తించి ఇరువైపులా మురుగునీటి కాలువలు నిర్మించడమే కాకుండా గ్రామంలో సుమారు 1300 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. రోడ్డు విస్తరణతో గ్రామ స్వరూపం మారుతోందని తహసీల్దార్ ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి సర్వే కావడంతో రెవిన్యూ ఎఫ్‌ఎంబి రికార్డు ప్రకారం సబ్ డివిజన్ మేరకు రోడ్డు విస్తరణను గుర్తిస్తున్నట్టు మండల సర్వేయర్ సత్యనారాయణ వివరించారు. ఆర్‌అండ్‌బి స్థలంలో దుకాణ సముదాయాలు లేక గృహ నిర్మాణ దారులను గుర్తించి వారికి తక్షణమే నోటీసులు జారీ చేయాలని పంచాయతీ ఈవో కృష్ణమోహన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విభూషణరావు, గ్రామ సర్పంచ్ కోనలోవరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్మడి సత్యదేవ్, ఉప సర్పంచ్ పందల దేవ, ఎంపిటిసిల ఫోరమ్ లీడర్ పూడి దేవ, మాజీ ఉప సర్పంచ్ గున్నాజీ, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం

ప్రజాశక్తి-గొలుగొండ: పుత్తడి గైరంపేట పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ రావుల శంకర్రావు, సర్పంచ్ పత్తి రమణ, హెచ్‌ఎం రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాజరైన తల్లిదండ్రులు

రోడ్డు భద్రతపై ర్యాలీ

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం నుండి రహదారి భద్రతపై ర్యాలీ చేపట్టారు. హెల్మెట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ సత్యనారాయణ, సిసిలు, ఎల్‌సిసీ, విఒఎ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న పలుశాఖ ల సిబ్బంది

హౌసింగ్ లే-అవుట్ల పరిశీలన

ప్రజాశక్తి-గొలుగొండ: మండల ప్రత్యేకాధికారి బి. వెంకటరావు హౌసింగ్‌డే కార్యక్రమంలో భాగంగా చోద్యం గ్రామపంచాయతీ లేఅవుట్లను సందర్శించారు. అనంతరం మండల సమీక్షలో భాగంగా మండల వివిధ శాఖల అధికారులతో సమావేశమై వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డేవిడ్‌రాజు, హౌసింగ్ ఎఇ గోపి, ఈఒపిఆర్‌డి రఘురామ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు

కోటవురట్ల:మండలంలో గొట్టివాడ గ్రామంలో శనివారం ఎంపిడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. కాలనీ నిర్మిస్తున్న ప్రాంతంలో విద్యుత్తు లైన్ ఆటంకంగా ఉందని ఈ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని లబ్దిదారులు అధికారులు దష్టికి తీసుకువెళ్లారు. సమస్యను పరిష్కరించాలని ఎంపిడీవో చంద్రశేఖర్ హౌసింగ్ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంజనీర్ జగదీశ్వరరావు, పిఆర్ ఇంజనీర్ వర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ కరుణ, ఏపిఎం రమణకుమారి పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న సిఐ

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -కొత్తకోట:కొత్తకోట గ్రౌండ్ బాయ్స్ ఆధ్వర్యంలో వేసవి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సిఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ శనివారం లాంచనంగా ప్రారంభించారు. స్థానిక జిల్లా పరిషత్ మైదానంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. స్థానిక గ్రౌండ్ బాయ్స్ నిర్వహించే ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో మొదట బహుమతి రూ 20 వేలను మాజీ సర్పంచ్ కోట నీలవేణి గోవిందరావు దంపతులు సమకూర్చగా, ద్వితీయ బహుమతి రూ.15వేలను శీలం గౌతం, తృతీయ బహుమతి రూ 10. వేలను జాలిపర్తి అమ్మాజీ, నాలుగవ బహుమతిని రూ 6000ను గోకాడ శేఖర్ అంద జేస్తున్నారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్ లకు కూడా ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ దేవా, మాజీ సర్పంచ్ కోట నీల వేణి, పాఠశాల హెచ్ఎం సత్యారావు, అభివద్ధి కమిటీ చైర్మన్ నానాజీ పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలో నగదు మాయం

ప్రజాశక్తి -రావికమతం:మండలంలో మేడివాడ గ్రామానికి చెందిన రైతు రావి కొండారావు తన బ్యాంకు ఖాతాలో రూ.50 వేలు పోవడంతో కన్నీరు మున్నీరు అవుతున్నాడు. ఆరుగాలం కష్టపడి పండించిన చెరుకు పంటను గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి తరలించాడు. .దీనికి సరిపడా మొత్తాన్ని షుగర్ ఫ్యాక్టరీ రైతు ఖాతాలలో జమ చేసింది. ఈ మేరకు గ్రామంలో ఉన్న మీసేవ కార్యాలయానికి వెళ్లి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం తన ఖాతాకు సొమ్ము వేశారా అని ఆరా తీశారు. బయోమెట్రిక్ ద్వారా బ్యాంకు ఖాతా వివరాలు పరిశీలించిన మీసేవ నిర్వాహకులు రూ.47 వేలు షుగర్ ఫ్యాక్టరీ జమ చేసిందని తెలియజేశారు. ఈ సొమ్మును బ్యాంకు నుండి తీసుకునేందుకు రావికమతం యూనియన్ బ్యాంకు కు శుక్రవారం వెళ్లాడు. తన ఖాతాలో డబ్బు లేదని సిబ్బంది తెలిపారు. ఈ సొమ్ములో తాను ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని బోరున విలపించాడు. బ్యాంకు అధికారులకు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు.

రాష్ట్రంలో సమర్థవంత పాలన

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి-మాడుగుల: సమర్థవంతమైన పరిపాలన వైసిపి ప్రభుత్వం ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శనివారం మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, మహిళలతో ముచ్చటించారు. గ్రామంలో 199 మందికి 3.58 కోట్ల రూపాయలతో ఇళ్ల పట్టాలు, నిర్మాణాలతో లబ్ధి చేకూరిందన్నారు. ప్రతి ఇంటికి మంచి నీరు సరఫరా పథకం నిమిత్తం 70 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కోడూరు నుండి ఎస్సీ కాలనీ వరకు రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా పథకం ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంలో 1.45 కోట్ల కుటుంబాలు పాల్గొన్నారని,1.1 కోట్ల మంది మిసిడ్ కాల్స్ ఇవ్వడం గర్వకారణమని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, వైసిపి నేతలు పడాల అప్పలనాయుడు, పడాల అప్పలరాజు, చింత మూర్తి, కలిమి గొసమ్మ, కలిమి గోపాల్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులతో మాట్లాడుతున్న బూడి

ప్రతి ఇంటికీ లబ్ధి

ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతంపై స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కృతజ్ఞతలు తెలియ జేశారు శనివారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరి నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతిపక్షాలకు కనువిప్పు కలిగే విధంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు.ప్రతి ఇంటికి సుమారు లక్ష నుంచి మూడు లక్షల వరకు లబ్ధి చేకూరిందని తెలిపారు. నియోజకవర్గంలో 90 వేల పైగా కుటుంబాలను కలిసి ప్రభుత్వ పనితీరు సంక్షేమ పథకాలు వివరించామన్నారు. 60 వేల కుటుంబాలు మిస్డ్ కాల్స్ తో జగనన్నకు మద్దతు తెలిపారు. పథకాలను పార్టీలు,రాజకీయాల కతీతంగా పథకాలు అందించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, జెడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, ఇన్చార్జి మున్సిపల్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, వైసిపి నాయకులు తమరాన శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం రమణ, నర్సీపట్నం పట్టణ వైసిపి అధ్యక్షులు ఏకాశివ, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, కౌన్సిలర్ బోడపాటి సుబ్బలక్ష్మి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు గోవిందరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పౌర హక్కులపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం జెడ్.కొత్త పట్నం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవ సభను నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ విరంశెట్టి లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రావికమతం తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ఫలాలను అట్టడుగు వర్గాలకు అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించే విధంగా ఎవరు నడిచినా చట్ట వ్యతిరేకతనని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో సామాజిక భవనం, తాగునీటి వసతికి బోర్వెల్, అర్హులకు గృహ వసతి కల్పించాలని స్థానికులు కోరగా సామాజిక అంశాలు పై నివేదిక తయారు చేసి జిల్లా అధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. ముందుగా స్థానిక ఎస్సి కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ చినబ్బాయి, కొత్తకోట ఎఎస్ఐ బాలన్న, గ్రామ నాయకులు వి. సురేష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల:రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ జానకమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. అన్నవరంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, దళితులు భూ సమస్యలు, సంక్షేమ పథకాలు అమలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎర్రం నాయుడు, ఈఒపిఆర్డి ప్రేమసాగర్, గ్రామ రెవెన్యూ అధికారి ఆశారత్నం, కార్యదర్శి సతీష్, హెచ్‌డబ్ల్యుఇ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

పలుచోట్ల భారీ వర్షం

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలో శనివారం ఈదురు గాలులు, వడగళ్లతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి భానుడు తన ఉగ్ర రూపాన్ని ప్రదర్శించగా, మధ్యాహ్నం ఒంటిగంట సమయం నుండి వాతావరణం ఒకసారిగా చల్లబడి ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల తో భారీ వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాలలో మామిడి తోటలు దెబ్బతిన్నాయి. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. మండలం కేంద్రంలో కురిసిన వర్షానికి సీతారామరాజు నగర్ మురుగునీటి కాలువలు పొంగడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. ఎంపిడీవో కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడ్డారు.

బుచ్చయ్యపేట : మండలంలో శనివారం మధ్యాహ్నం భారీగా ఈదురుగాలులు వీచాయి. ఉదయం నుంచి భానుడు ప్రతాపం చూపగా, మధ్యాహ్న సమయానికి వాతావరణం చల్లబడి, ఈదురుగాలులతో వర్షపు జల్లుల ప్రారంభమయ్యాయి. భారీ ఈదురు గాలులు కారణంగా మండలంలోని బంగారమెట్ట, చిన్నప్పన్నపాలెం, దిబ్బిడి, బుచ్చయ్యపేట, కందిపూడి తదితర గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు నేల రాలిపోయాయి. దీంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల చెట్టు కొమ్మలు విరిగి రోడ్డుపై పడ్డాయి. బుచ్చయ్యపేట చెరువుకట్ట వద్ద గల మర్రిచెట్టు కొమ్మ రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు కొద్ది సమయం ఇబ్బందులు ఎదురయ్యాయి.

నాటుకోళ్ల ఫారంపై కుక్కల దాడి

ప్రజాశక్తి-గొలుగొండ:నాటుకోళ్ల ఫారంపై కుక్కలు దాడి చేసి 10 కోళ్లను చంపేశాయి. ఏఎల్ పురం గ్రామంలో చింతల అచ్చిరాజు మాస్టారు ప్రైవేటు పాఠశాల వద్ద గల నాటుకోళ్ల ఫారంలోకి వీధి కుక్కలు సుమారు ఐదు ప్రవేశించి నాటుకోళ్లపై ముకుమ్మడిగా దాడి చేశాయి. ఈ దాడిలో 10 నాటుకోళ్లు మృత్యువాతపడ్డాయి. ఫారమ్ యాజమాని చింతల సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఎన్నో సార్లు కుక్కల విషయమై పంచాయతీకి తెలియజేసినా స్పందించలేదన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-యంత్రాంగం: జెఇఇ మెయిన్స్-2023 ఫలితాల్లో విశాఖ విద్యార్థులు ప్రతిభ చాటారు. వీరిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

మధురవాడ : మారికవలసలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల నుంచి 38 మంది విద్యార్థులు హాజరుకాగా ముగ్గురు 70 శాతంపైన పర్సంటైల్ సాధించారని, 27 మంది అడ్వాన్స్‌కు క్వాలిఫై అయ్యారని ప్రిన్సిపల్ ఎల్.శివప్రసాద్ తెలిపారు. అరకు వ్యాలీ మండలానికి చెందిన పి.రాహుల్ కంప్యూటర్ ఇంజినీరింగ్ కావాలన్న లక్ష్యంతో కష్టపడి 86.1546 పర్సెంటైల్ సాధించినట్లు చెప్పారు. ముంచింగిపుట్టు మండలం సంత వీధికి చెందిన కె.రవిశంకర్ పిడబ్ల్యుడి కేటగిరీలో ఆల్ ఇండియా 47వ ర్యాంకు సాధించాడని తెలిపారు. ఈ విద్యార్థులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటిడిఎ పిఒ వి.అభిషేక్, డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు అభినందనలు తెలిపారు.

'శశి' విద్యార్థుల ప్రతిభ

తగరపువలస : జెఇఇ మెయిన్ ఫలితాల్లో స్థానిక శశి విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ తెలిపారు. కె.అభిరామ్ 99.93 శాతం, కె.సాయిరామ్ 99.91 శాతం సాధించినట్లు పేర్కొన్నారు. ఆలిండియా ర్యాంకుల్లో ఎస్.రామహర్షిణి (82వ ర్యాంక్), కె.అభిరామ్ (139), పి.సాయిరామ్ (194), పి.రాజ్‌కుమార్ (224), ఎం.సతీష్ (251), బి.కావ్య (327), వివిఎస్ గున్వంత్ (450) సాధించారని తెలిపారు.1000 లోపు 7 ర్యాంకులు, 2000 లోపు 18 ర్యాంకులు, 3000లోపు 20 ర్యాంకులు, 5000లోపు 34 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. శాతం వారీగా 99 శాతం పైన 15 మంది, 98శాతం పైన 26మంది, 97 శాతం పైన 38మంది, 96 శాతం పైన 49మంది, 95 శాతంపైన 58మంది ప్రతిభ కనబరిచినట్లు చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రాంతి సుధ తెలిపారు

శ్రీ ప్రకాష్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి -పాయకరావుపేట: జేఈఈ మెయిన్స్‌లో స్థానిక శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా లెవెల్ లో ఎస్.సి కేటగిరీలో ఎన్.సూర్య చరణ్ - 61వ ర్యాంకు, జనరల్ విభాగంలో ఎస్.అశోక్ - 5961వ ర్యాంకు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ వివిఎస్ భానుమూర్తి తెలిపారు. శ్రీ ప్రకాష్ కళాశాలలో ఇస్తున్న జేఈఈ మెయిన్స్ కోచింగ్ ద్వారా ఈ సంవత్సరం 17 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించారని శనివారం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్ వి కె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ అభినందించారు.

సూర్య చరణ్

అశోక్